# పంట సాగుచేస్తుంటే అటవీ అధికారుల వేధింపు



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 31 | డిసెంబరు, 2025 | పేజీలు :08


## శ్రీ కల్యాణ వెంకటేశ్వర క్షేత్రంలో...
# ముక్కోటి ఏకాదశి మహోత్సవం



**ప్రజాపక్షం/గజ్వేల్:**ప్రసిద్ధ వర్గల్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో తెల్లవారు జామున ఉత్సవానికి శ్రీకారం చుట్టగా, వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి విశేష అభిషేకము, లక్ష తులసి అర్చన, విశేష పూజలు, ప్రత్యేక అలంకరణ తదితర ఘనంగా నిర్వహించారు. అలాగే విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు శ్రీ స్వామి వారు ఉత్తర ద్వార దర్శనం కల్పించగా, క్షేత్రం గోవింద నామస్మరణతో మార్మోగింది. అనంతరం భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పురవీధుల్లో ఊరేగించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కల్యాణవేదికపై అధిష్టింపజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎదుర్కోలు ఉత్సవం, ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రల సమర్పణ, మాంగల్య ధారణ తదితర దృశ్యాలు భక్తులను కనివిందు చేయగా, స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు బాల ఉమామహేశ్వర శర్మ, ఆలయ నిర్మాణ దాత, వాసు గ్రూప్స్ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, ఆలయ కమిటీ నిర్వాహకులు యాయవరం, రాజశేఖర శర్మ, సత్యనారాయణ, దాచేపల్లి వెంకట పాల్గొన్నారు.

## సిద్దిపేటలో కన్నుల పండువగా
# ముక్కోటి ఏకాదశి వేడుకలు

* గోవింద నామ స్మరణతో మార్మోగిన వెంకటేశ్వరాలయాలు
* వేలాదిగా తరలివచ్చిన భక్తులు- ఏర్పాట్లలో ఆలయ నిర్వాహకులు వైపల్యం ఇబ్బందుల్లో ప్రజలు
* వృద్దులు,వికలాంగులకు తప్పని తిప్పలు
* పోలీసు అధికారుల తీరుతో భక్తుల అవస్థలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో కొత్త వెంకటేశ్వరాలయంలో మూక్కోటి ఏకాదశి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. మూక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయటంలో ఆలయ కమిటి, నిర్వాహకులు పూర్తిగా వైపల్యం చెందారని ఆరోపణలు వ్యక్తమవుతున్నారు. ప్రతి ఏట మూక్కోటి ఏకాదశిని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది.

తరువాయి 4వపేజీలో....

# ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

## డిసెంబర్ 31 సాయంకాలం నుండి విస్తృత స్థాయిలో వాహనాల తనీఖీలు ,డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలుకే
## జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి** ;నూతన సంవత్సర వేడుకల పేరుతో సామాన్య ప్రజానికానికి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరగణించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్, పంకజ్ పేర్కొన్నారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకులు నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. డిసెంబర్ 31 వేడుకలకు సంబందించి ఏలాంటి అక్రమ రవాణా జరగకుండా ఇప్పటికే వాహనాల తనిఖీలు ప్రారంభించడం జరిగిందని డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండే పోలీసు బృందాలు విస్తృత స్థాయిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తాయని తెలిపారు. పట్టణ ప్రాంతాలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల రోడ్లపై తనిఖీలు ఉంటాయని మద్యం ,సేవించి వాహనాలు నడిపే వారిపై కేసు

తరువాయి 2వపేజీలో....

# మేడారం జాతర పనులు మహా అద్భుతం

## మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఆసియా ఖండంలోని ఆదివాసీల అతి పెద్ద మేడారం సమ్మక్క సారలమ్మల జాతర పనులు పరిశీలించిన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ, మేడారం వన దేవతలు



సమ్మక్క సారలమ్మల మహా జాతరకు ప్రత్యేక శ్రద్ధ చూపి వందలాది కోట్లు రూపాయలు కేటాయించినందుకు మా ఆదివాసి ఆడబిడ్డ మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, 1000 సంవత్సరాలైనా చెరిగిపోని చెక్కుచెదరని పాలరాయి తో గుడి నిర్మాణం చేపడుతున్నందుకు అదేవిధంగా ఆదివాసులకు సంబంధించి సంస్కృతి సంప్రదాయాలు ఆషారాలు 3 గొట్టు నుండి 7 గోట్టు కు సంబంధించి ఆదివాసి దేవరలు దేవర యొక్క బొమ్మలు పడగలు డాలు గుడ్డలు ఆదివాసి కోయ మూలాలు ఆదివాసి కోయల లిపి ఆదివాసి జీవన విధానం ఆదివాసి జీవన శైలిని మేడారం వనదేవతల ప్రాంగణంలో అడుగు పెట్టగానే ఆదివాసి సంస్కృతి సంప్రదాయం ఉట్టిపడేలా ఆదివాసి కోయల మూలాలను లిక్కించినందుకు సమ్మక్క సారలమ్మల పరిశోధన బృందం మా యువ నాయకుడు మైపతి అరుణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ కమిటీ అన్నారు. ఈ కార్యక్రమంలో మన్య సీమ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, ఉపాధ్యక్షుడు ఈసం యాదయ్య, జిల్లా నాయకులు తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, ఆక తిరుమల రావు, గొప్ప చంద్రకాంత్, చాద హరిబాబు, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, పూనెం రాములు, జబ్బ నరేష్, చీమల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో డిజెలకు అనుమతి లేదు

## ఎస్‌పి డా. శబరీష్



**ప్రజాపక్షం/-మహబూబాబాద్:**డిసెంబర్ 31 మరియు జనవరి 1 తేదీల్లో నూతన సంవత్సర వేడుకలకు ఎలాంటి డీజే కార్యక్రమాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలని నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్లపై కేకలు వేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లపై బాణాసంచా కాల్చడం, కేకులు కట్ చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించడాన్ని సహించబోమని, మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీ గారు హెచ్చరించారు. డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం ఒక్కటే అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ డా. శబరీష్ కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ మైనింగ్‌ను వెంటనే నిలిపివేయాలి

ప్రజాపక్షం/కొండాపూర్:తేర్పోల్‌లో అక్రమ మైనింగ్ ను వెంటనే నిలిపివేయాలి తేర్పోల్ గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వీరు ఈ వినతి పత్రంలో కొండాపూర్ మండలం పరిధిలోని తేర్పోల్ గ్రామంలోని గుట్టపైన నిర్వహిస్తున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని వివరించారు. అంబేద్కర్ సంఘం జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ తేర్పోల్ గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తేర్పోల్ గ్రామస్థులు మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్యను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ఉపసర్పంచ్‌మల్లేష్, రైతు సంఘం నాయకులు నర్సింహారెడ్డి తేర్పోల్ గ్రామస్థులున్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

ప్రజాపక్షం/అల్లాదుర్గం:అల్లాదుర్గం మండల కేంద్రంలో గల పురాతనమైన వెంకటేశ్వర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు పూజారి శిలంకోట ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూజారి ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ, పుష్యమాసం శుక్లపక్షంలో వచ్చే వైకుంఠ ఏకాదశి చాలా పవిత్రమైనది దీన్నే సర్వ ఏకాదశి, అని అంటారు ఈ ఏకాదశి రోజు మహావిష్ణువు గరుడ వాహనుడై మూడు కోట్ల మంది దేవతలు కలిసి భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తారని పురాణాలు చెబుతున్నాయి. అందువలన ఈ ఏకాదశికి అంత ప్రాముఖ్యత ఉందని ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే ఆ మహావిష్ణువును దర్శించుకున్నంత పుణ్యఫలం లభిస్తుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వచ్చి స్వామివారికి ప్రొద్దున నుండి అభిషేకం పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవములో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్, రిటైర్డ్ టీచర్ బిజ్జా సత్యనారాయణ దంపతులచే వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఈ కళ్యాణోత్సవం కన్నులారా వీక్షించి ఆనంద పరవసులయ్యారూ అనంతరం స్కూల్ పిల్లలచే భక్తి గీతాలు పై నృత్య ప్రదర్శనలు చేశారు. సాయంత్రం పల్లకి సేవ రథముపై స్వామివారిని పురవీధుల గుండా కోలాటాలు నృత్యాలతో ఘనంగా రథయాత్ర నిర్వహించారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



ప్రజాపక్షం /సంగారెడ్డి : వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠేకాదశి వంటి పవిత్ర దినంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ఎంతో శుభప్రదమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికి వై కుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేసి జైలుకు పంపించడం జైలుకు పంపించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ఇట్టి విషయాల్లో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మైనర్లు, వాహనాలు, నడిపితే సంబంధిత వాహన యజమాన కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలకు పార్టీలకు డీజేలకుఏలాంటి అనుమతులు లేదని, పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు,మైకులు ఏర్పాటు చేస్తే డీజేలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ వేడుకల సందర్భంగా నిర్వహించుకునే ఏలాంటి కార్యక్రమాలైన తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని ,అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వ్యక్తులపై చట్ట రీత్య కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

**జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు**

జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉందని పోలీసుల ముందస్తు అనుమతి లేనిదే ఏలాంటి సభలు ,సమావేశాలు ,నైట్ పార్టీలు నిర్వహించరాదు. డిసెంబర్ 31 అర్ధరాత్రి పెద్ద శబ్ధాలతో కూడిన డీజేలు వినియోగించి ఇతరులనుఇబ్బందులకు గురిచేయరాదు. జిల్లా వ్యాప్తంగా డీజేలు వినియోగించడం నిషేధం అని నిబంధనలు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే డీజేలు ,సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరిగుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం ,వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా ,సౌండ్స్ చేస్తూ నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మైనర్ డ్రైవింగ్ ర్యాష్, డ్రైవింగ్ బైక్ , రేసింగ్, త్రిబుల్ రైడింగ్ సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే అట్టి వ్యక్తులపై చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. న్యూఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్ ,గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినకఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలని, మైనర్లకు మద్యం అమ్మితే షాప్ యాజమానులపై కేసు నమోదు చేయడం జరుగుంతుందని బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాలో మద్యం సేవించకూడదన్నారు.

పైన తెలుపబడిన సూచనలు ఎవరైన ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 ,పోలీస్ కంట్రోల్ నెంబర్ 8712656739కు సమాచారం అదించవలసిందిగా సూచించారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ నూతన ఆశయాలను కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఆనందోత్సాహాలతో తగిన జాగ్రత్తలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.

## నిరంతరంగా యూరియా సరఫరా

### రైతులు అందోళన చెందొద్దు: కలెక్టర్



ప్రజాపక్షం/సంగారెడ్డి: జిల్లాలో యూరియా ఎరువుల సరపరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. జిల్లాలోని అన్ని పిఎసిఎస్ సహకార సంఘాలు ,అగ్రో కేంద్రాలు , హెచ్‌పిసి ,డిసిఎంఎస్ కేంద్రాలు ప్రైవేట్ డీలర్లు వద్ద యూరియా సరిపడ నంత స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 4766 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని ఇందులో సహకార సంఘాల వద్ద 444 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ డీలర్ల వద్ద 502 మెట్రిక్ టన్నులు మార్క్‌ఫెడ్ బఫర్‌స్టాక్ 3819 మెట్రిక్ టన్నుల ఉన్నాయని పేర్కొన్నారు. యూరియా సరఫరా విడతల వారిగా కొనసాగించబడుతున్నందున రైతులు ఎటువంటి అందోళనకు ,ఆపోహలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా అందరు పిడిపి లు ఏవోలు ఎఈఓలు అందుబాటుల్లో ఉండ నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు వెల్లడించారు. రైతులందరూ ప్రశాంతతతో అవసరమైన మేరకు యూరియా కొనుగోలు చేయాలని కోరారు . అనవసరంగా అధికంగా కొనుగోలు చేయకుండా సహకరించాలని సూచించారు.

## మౌలిక సదుపాయాల పనులు మిషన్ మోడ్‌లో పూర్తి

### పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి :జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




ప్రజాపక్షం / సంగారెడ్డి : పాఠశాలలు రెసిడెన్షియల్ స్కూల్‌లలో చేపడుతున్న మౌలిక సదుపాయల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేపడుతున్న మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వంద శాతంగాఉండాలని వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులను ముందుగానేగుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తోబోధన చేపట్టాలని సూచించారు. పాఠశాలలో ఈజీఎస్ కింద మంజూరైన మరుగుదొడ్లన్నింటిని వెంటనే గ్రౌండిగ్‌చేయాలని రెండు రోజుల్లో ఏజెన్సీలను గుర్తించి రెండు నెలలలోపు అన్ని టాయిలెట్లు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పనులను పంచాయతీ రాజ్ శాఖ మిషన్ మోడ్‌లో చేపట్టాలని ఎప్పటికప్పుడు పాలప్ చేసి పూర్తి చేయాల్సిన బాధ్యత ఎంఈఓలదని స్పష్టం చేశారు. వినియోగించిన నిధులకు సంబందించి యూసీలను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 52 రోజుల ప్రత్యేక తరగతుల కార్యాచరణ ప్రణాళిక ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డిఓ జ్యోతి డీఈఓ వెంకటేశ్వర్లు ,ఎంఈఓ లు ఈడబ్ల్యూ డిఐసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు ,హెడ్‌మాస్టర్లు సెక్టర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## '' ఆశ్రమ ఆకృతి స్వచ్ఛంద సంస్థ ,క్వాల్కమ్ సహకారంతో విద్యార్థులకు వైద్య పరీక్ష ''

### మండల విద్యాధికారి ఎన్.శంకర్

ప్రజాపక్షం /సంగారెడ్డి:జెడ్‌పిహెచ్ ఎస్ ఆత్మకూరు పాఠశాలలో విద్యార్థులకు చెవి, ముక్కు ,గొంతు ,కంటికి సంబంధించిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఆరుణ ,వారి వైద్య బృందంచే ముక్కు ,చెవి, గొంతు కళ్ళ అవయవాల పట్ల విద్యార్థులు ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి లోపాలున్న విద్యార్థులకు కంటి అద్దాలు కూడా అందిస్తామని డాక్టర్లు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్‌శంకర్ పాఠశాల సిబ్బంది పాఠశాల విద్యార్థులకు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ వడ్ల నిఖిత బింబాదర్ చారి, ఆత్మకూరు గ్రామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసఫ్ , వార్డు మెంబర్, అనంతయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బింబాదర్, చారి మాట్లాడుతూ విద్యార్థులు కన్ను,చెవి, గొంతు, కళ్ళు అవయవాల పట్ల శుభ్రంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. జడ్‌పిహెచ్ ఎస్ ఆత్మకూరు విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించినందుకు డాక్టర్ బృందానికి పాఠశాల ఇంచార్జ్ ప్రదానోపాధ్యాయులు సందీప్, కుమార్, కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి: ఎస్ఐ

ప్రజాపక్షం/కొండాపూర్ :నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి సూచించారు. ప్రమాదాలకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో కలిసి ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ రోజు రాత్రి మండల వ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తు ,నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందికలిగించే విదంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేయాలని మైనర్లకు మద్యం విక్రయించరాదని ,ప్రభుత్వ స్థలాల్లో బహిరంగ ప్రదేశాలలో మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాష్‌డ్రైవింగ్ , బైక్‌రేసింగ్, స్టంట్స్ డీజేలు ,టపాసులు మద్యం మత్తులో వాహనాలు నడపడం, నిషేధమని స్పష్టం చేశారు.. అల్లర్లకు తావు లేకుండా ప్రశాంతమైన వాతారణం లో ఆనందంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలన న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున బ్యాంకు ఖాతా వివరాలను వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి ఇవ్వరాదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కొండాపూర్ పోలీస్ స్టేషన్ సంప్రదించాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

ప్రజాపక్షం / సంగారెడ్డి :రామచంద్రాపురం పరిధిలోని ఇక్రిసాట్ వద్ద ఎస్‌బిఐ బ్యాంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువతి మృతి చెందింది. మృతురాలు నికిత (27)సంవత్సరాలు ప్రయోగశాలలో (ల్యాబ్) పని చేస్తుండగా విధులకు వెళ్లేందుకు ఆక్టీవా స్కూటీ నెం టీఎస్ 12ఈ వైపై బయలు దేరింది. ఈ ఘటనకు సంబంధించి మృతురాలి సోదరుడు వి. వాహ వి.వాహేశ్వర తండ్రి గంగయ్య, స్వామి (36) సంవత్సరాలు కులం , వీరశైవ లింగాయత్ నివాసం నందిగామ గ్రామం పటాన్‌చెరు సంగారెడ్డి జిల్లా పిర్యాదు అందజేశారు. ఉదయం సుమారు 08.20 గంటలకు ఆమెకు రోడ్డు ప్రమాదం జరిగినట్లు సమాచారం అందింది. సంఘటన స్థలానికి చేరుకున్న సమయంలో ఆమెకు తల ,ముఖభాగాలల తీవ్ర గాయాలు ఉండి ఆమె మృతి చెందినట్టు గుర్తించారు. ప్రాథమిక విచారణలో శ్రీ చైతన్య స్కూల్ బస్సు నెం టీఎస్08యుజే 7961 డీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ప్రమాదం అనంతరం బస్సు అక్కడ ఆగకుండా వెళ్లిపోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నారు. దర్యాప్తు కొనసాగుతుంది

## కాసింపూర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తాండ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ లౌడ్య రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళా గ్రూప్ సంఘాల వారికి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, మహిళా సంఘాల అధ్యక్షురాలు నీల రేణుక, మహిళా గ్రూప్ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట పోలీస్ వారి ప్రజలకు సూచన

**ప్రజాపక్షం/నిజాంపేట్:**ఒక్కరోజు రాత్రి కాదు, జీవితం, నూతన సంవత్సరం కావద్దు విషాదం నిజాంపేట మండల ప్రజలకు స్థానిక ఎస్సై రాజేష్ తెలియజేయునది ఏమనగా, డిసెంబర్ 31వ తేదీన మండల పరిధిలో అన్ని గ్రామాల ప్రజలకు అన్ని పార్టీల నాయకులకు ముఖ్యంగా యువతకు తెలియజేయునది, సంవత్సరం చివరి రోజు రోడ్లపై డిజే సౌండ్ పెట్టుకొని గుంపులుగా చిందులు వేయరాదు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తించ బడినచో, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి, నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చౌకత్ పల్లిలో ఉచిత వైద్య శిబిరం




**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని చౌకత్ పల్లి. తండ,వడ్డెర కాలనీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీల గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహిఎంచి గ్రామస్తులకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సలహాలు సూచనలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత క్యాంపులో 350 కు పైబడి ప్రజలువినియోగించుకున్నారు. ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ను వినియోగించుకున్న గ్రామస్తులు గొప్ప సేవ చేస్తున్నారు ఇలాంటి నాయకుడే మాకు కావాలని గ్రామస్తులు కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఉచిత హెల్త్ క్యా ంప్ నిర్వహించిన టువంటి లీలా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటింటికి అందిస్తాం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటింటికి తప్పకుండా అందిస్తామని పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ అన్నారు. ప్రభుత్వం నుంచి మహిళలకు ఉచితంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా సర్పంచ్ మురళీగౌడ్, ఉపసర్పంచ్ మంగళపర్తి స్వామి చేతులమీదుగా మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మురళీగౌడ్ మాట్లాడుతూ మహిళలను గౌరవించాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ సర్కార్ నాణ్యమైన ఇందిరమ్మ చీలను అందించడం జరుగుతేందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నగేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, వార్డు సభ్యులు గొల్ల భిక్షపతి, దాసరి బుచ్చిబాలేష్, ఈరన్ రాజు, లలిత ఆంజనేయులు, అమృతహనుమంతు, గ్రామఖ్య సంఘం ప్రతినిధులు వివోఏ బుర్ర విజయలక్ష్మి, సోమన్నగారి పార్వతి , రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/కొల్చారం:**ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం మండల కేంద్రం లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా, రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**ప్రజాపక్షం/కొల్చారం:**మండల పరిధిలోని దుంపలకుంట చౌరస్తా లో ఆదివారం అర్ధరాత్రి దొంగతనానికి పాల్పడిన నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కుల్చారం పోలీస్ స్టేషన్ Cr.No. 213/2025 214/2025 U/sec 331(4), 305 BNS దుంపలకుంట దొంగతనం కేసులు కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుంపలకుంట ఎక్స్ రోడ్ వద్ద జరిగిన దొంగతనం కేసులను కుల్చారం పోలీసులు విజయవంతంగా చేధించారు. ఈ కేసులో నిందితుడిగా సంపంగి శివకుమార్ వడ్డే కుమార్, తండ్రి మల్లయ్య, వయసు 34 సంవత్సరాలు, వృత్తి లేబర్, నివాసం దుంపలకుంట గ్రామం, కొల్చారం మండలం, మెదక్ జిల్లాగా గుర్తించారు. ఇతడు చిన్నప్పటినుండి మద్యం మరియు చెడు వ్యసనాలకు బానిసై, గతంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి కేసులు నమోదై, సుమారు ఐదు నెలల క్రితం జైలు నుండి విడుదలైన అలవాటైన నేరస్తుడిగా గుర్తించారు. తేదీ 28.12.2025 నాడు రాత్రి సుమారు 12:00 గంటలకు, మద్యం సేవించిన అనంతరం, తన ఇంటి నుండి ఒక గడ్డపార తీసుకొని దుంపలకుంట ఎక్స్ రోడ్ వద్ద నాలుగు షాపుల తాళాలు పగులగొట్టి నగదును దొంగలించాడు.

ఈ ఘటనలపై Cr.No.213/2025 214/2025, U/sec 331(4), 305 BNS కింద కేసులు నమోదు చేయబడ్డాయి. తేదీ 30.12.2025 నాడు ఉదయం సుమారు 05:00 గంటలకు, కుల్చారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని, పంచుల సమక్షంలో అతని వద్ద నుండి రూ.18,500/ నగదు మరియు దొంగతనానికి ఉపయోగించిన సుమారు మూడున్నర అడుగుల పొడవు గల గడ్డపారను స్వాధీనం చేసుకున్నారు. నింధితుడిని న్యాయస్థానానికి హాజరు పరచి రిమాండ్‌కు పంపించగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ వెల్లడించారు.

## బిసిలకు విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థలల్లో 42 శాతం రిజర్వేషన్

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** తెలంగాణలో బి సి లకు ఉద్యోగ, విద్య, తో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తు బుధవారం బి సి హక్కుల సాధన సమితి అధ్వర్యంలో హుస్నాబాద్ డివిజన్ కేంద్రంలో ఐ వో సి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం అర్‌డివోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా బి సి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనచారి మాట్లాడుతూ గత నెలలోబి సి హక్కుల సాధన కోసం చేపట్టిన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. బి సి హక్కుల సాధన చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంపై ఓత్తిడి తీవ్రతం చేసి తీరుతామని హెచ్చరించారు. దేశఃలో పది మందికి అన్నివిధాల సేవలందించేబి సి లను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బి సి రిజర్వవేషన్లు అములు చేసి కేంద్రానికి పంపిచిన నేటికి కేంద్ర ప్రభుత్వం అమోదం చేయలేదని వెంటనే, బి సి బిల్లును అమొదం చేసి 9 వ షెడ్యల్‌లో చేర్చి పార్లమెంటులో అమోదం తెలుపాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబి సి నాయకులు బాస్కరచారి, రాజమౌళి, వేంకటేశం, తో పాటు బి సి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మంగళవారం వైష్ణవ దేవాలయాలలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో కొలువైన చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ దంపతులు,ఉప సర్పంచ్ వాణి కిషన్,బిఆర్ఎస్ నాయకుడు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ సిద్ధర బోయిన శ్రీనివాస్,జెపి యాదవ్,సంతోష్ యాదవ్,రంజిత్‌గౌడ్‌లు పత్ర్యేక పూజలు నిర్వహించారు. పోన్నాల గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ సృజన సంపత్‌యాదవ్,మాజీ సర్పంచ్ తన్నీరు శ్రీనివాస్ దంపతులు,స్వయంభు లక్ష్మి నరసింహాస్వామి దేవాలయంలో నాంచార్‌పల్లి,బక్రిచెప్యాల,పోన్నాల గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**హుస్నాబాద్‌లో:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీవేంకటేశ్వరదేవాలయం, శ్రీరామాలయం, శ్రీక్రిష్ణదేవాలయలల్లో ఉదయం 4 గంటల నుంచే భక్తు తాకిడితో మధ్యాహ్నాం 4గంటల వరకు దేవాలయాలు కిట కిటలాడాయి. పౌరమానం ప్రకారం సూర్యడు ధనస్సురిశిలోకి ప్రవేశించడం మే ధనుర్మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశినాడు ధనుర్మాసం ప్రవేశించాక వచ్చే శుద్ధ ఏకాదశి వైకుంఠ ఏకాదశి పర్వదినం అనగా పవిత్రమైన రోజు భగవంతుని అరాధనకే భక్తులు అరాధించే రోజు వైకుంఠ ఏకాదశి. ఈ పర్వదినం యొక్క ప్రత్యేకత, ఉత్తర ద్వారాదర్శనం అనగా ఉత్తర దారం నుండి పరమాత్ముడు భక్తులకు ధర్శనచేస్తాడని నమ్మకం. ఈ కార్యక్రమంలో పట్టణంలో ప్రముఖులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుండి రావడంతో దేవాలయాలు భక్తులు సందడితో సందడిగా మారాయి. అలాగే పట్టణ అర్యవైశ్య సంఘం నాయకులు భక్తులకు పండ్లు , పులిహోర, లడ్డు ప్రసాదములు పంపిని చేశారు.

## కళాజాత ద్వారా బ్యాంక్ సేవల గురించి అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం రోజున నిజాంపేట బ్రాంచ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అవగాహన సదస్సు నస్కల్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కళాజాతి బృందం తో బ్యాంక్ మేనేజర్ రాజకుమార్ మాట్లాడుతూ బ్యాంకు సేవలపై, ఇన్సూరెన్స్, ప్రైవేటు బ్యాంకుల లో జరిగే మోసాలు సైబర్ మోసాలు రైతులకు, పంట రుణాలు, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి. ప్రతి ఒక్కరూ ఖాతాలు ఉన్న అందరు కూడా ఇన్సూరెన్స్ లు చేసుకోవాలి, నిజాంపేట్ బ్రాంచ్ మేనేజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కళాజాతి బృందం మరియుఛానల్ మేనేజర్ వెంకటేష్ బ్యాంకు మిత్ర పిట్ల మౌనిక పాల్గొన్నారు.

## సర్పంచ్ కృష్ణ గౌడ్‌ను కలిసిన అంగన్వాడీ టీచర్లు

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**కౌడిపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ మల్లికార్జున గౌడ్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఘనంగా విజయం సాధించిన సందర్భంగా సన్మానింన గ్రామ అంగన్వాడి టీచర్లు ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లు సన్మానించడం సంతోషకరమని అంగన్వాడి చిన్నారుల సంరక్షణ, మహిళా సాధికారత పోషణ, విద్యా బోధనలో చిన్నారులను దిద్దాలని అంగన్వాడి టీచర్లను తెలియపరచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఫరీదా నిర్మల రజియా తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తలారి అవినాష్ కుమార్

**ప్రజాపక్షం/టేక్మాల్ :**టేక్మాల్ మండల పరిధిలోని బోడ్మట్‌పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్‌కు రాష్ట్ర సర్పంచుల సంఘం నూతన కార్యవర్గంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా చోటు దక్కింది. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు కథాయి ఆశాదీప్ రెడ్డి ఆయనకు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. నియామకం అనంతరం తలారి అవినాష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహా, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు శంకరప్ప, బోడ్మట్‌పల్లి గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామాభివృద్ధి కోసం తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన పాపయ్యపల్లిలోని రైతులు విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళగా తక్షనమే వారు స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి మంగళవారం నూతన ట్రాన్స్ఫార్మర్,32 విద్యుత్ పోల్స్,సరిపడు కేబుల్ వైరు ఏర్పాటు ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఎమ్మె ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ నూతనంగా బోర్ వేయించారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,జెల్ల ప్రభాకర్,అక్కరవేణి పోచయ్య,ఐలేష్,గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో కన్నుల పండువగ ముక్కోటి ఏకాదశి వేడుకలు



( మొదటిపేజీ తరువాయి)

కాని ఈ సంవత్సరం ఆలయ కమిటి అధికారులు అధికారులు, పాలకవర్గం తమకేమిపట్టనట్లు వ్యవహరించనట్లు సర్వత్రా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కార్యనిర్వహాణాధికారి కనీసం వైకుంఠ ఏకాదశి ఒక రోజు ముందు సెలవులో వుండటంతో ఆలయసిబ్బంది, ఆలయ ట్రస్టు వంశపార్య చైర్మన్ కనీసం పట్టించుకోలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ప్రతియేట తెల్లవారు జామున 4 గంటల నుండి రాత్రి వరకు 50 వేల భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకుంటారు.ఇందుకోసం ప్రతియేట ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఆలయకమిటి పాలకవర్గం, కార్యనిర్వహణాధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవసరమగు ఏర్పాట్లు చేసేవారు. ఇందుకోసం దేవాలయం ముందు నుండి రెండు క్యూలైన్లు, వెనుకనుండి రెండు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు సర్వదర్శనం, వంద రూపాయల ప్రత్యేక దర్శనం. ఆలయ డోనర్లు, విఐపిలకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయట ఆనవాయితీగా వస్తుంది. ముందుగా ఆలయ కమిటి అధికారులు ప్రచారం నిర్వహించి ఏవరి క్యూలైన్ నుండి వారిని పంపించేవారు. కాని ఈసారి ఏవరు పట్టించుకోకపోవటంతో పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజామున 3 గంటల నుండి క్యూలైన్లు స్వామి దర్వనం కోసం పడిగాపులు కాసారు. ఉదయం 4.30 గంటలకు ఆలయ ఉత్తర ద్వారం గుండా గోదారంగనాధుల భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పల్లకిద్వారా మేళాతాళాల మధ్య భక్తులు ఉత్సవ విగ్రహాలను గుడి చుట్టు ఊరేగించారు. ఆనంతరం భక్తులకు దర్శనార్థం శ్రీనివాస ధ్యాన మందిరంలో భక్తుల సందర్శనార్థం ఉంచారు. అలాగే ఆలయంలో మూలవిరాట్ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారు జామున 5 గంటల వ రకే గాంధీ వరకు రెండు క్యూలైన్లు జనంతో నిండిపోయాయి. అలాగే విఐపి, ఆలయ దాతల క్యూలైన్లు సైతం జనంతో నిండిపోయాయి. పోలీసులు ప్రత్యేక డోనర్ పాస్‌లు ఉన్నప్పటికి భక్తులక పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వ్యక్తమైనాయి. అలాగే మీడియా వారి పట్ల పోలీసులు దురుసగా వ్యవహరించారు. గుర్తింపు కార్డులు ఉన్నప్పటికి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో పోలీసుల తీరుతో భక్తులు పడరాని పాట్లు పడ్డారు. ముఖ్యంగా వృద్దులు,వికలాంగులు, చంటి పిల్లలతో వచ్చిన భక్తులు అనేక అవస్థలు పడ్డారు. భక్తులు ముక్కోటి దర్శనానికి వచ్చి ముప్పు తిప్పలు పడుతుంటే ఆలయ కమిటి అధికారుల రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకోవటంతో నిమగ్నమైనారు. ఇటు ఆలయ అర్చక బృందం సైతం వారి సేవలో తరించారు. ఆలయ కమిటీ, సిబ్బంది తీరుపై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనికి తోడుగా పోలీసు అధికారులు పలు ఆంక్షలతో ట్రాపిక మళ్లీంచటంతో భక్తులు ఏక్కడికక్కడే నానా అవస్థలు ఎదుర్కోన్నారు. ఏది ఏమైనప్పటికి భక్తులు వెంకటేశ్వరస్వామని దర్శించుకొని తమ బాధలను మరిచిపోయారు. ఆలయాల్లో ఇష్టానుసారిగా వాలంటీర్లను ఏర్పాటు చేయటంతో భక్తులు పలు అవస్థలు పడ్డారు. వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కలెక్టర్ హైమావతి, ఆర్డీఓ సదానందం, మున్సిపల్ చైర్మన్ కడవేరుగు మంజుల రాజనర్సు, కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణను ఘనంగా సన్మానించారు.

అలాగే పాత వెంకటేశ్వరస్వామి, సీతారామచంద్రస్వామి ఆలయం, పంచముఖ ఆలయం, ప్రసన్నంజనేయ ఆలయం, రావిచెట్టు హనుమాన్ ఆలయాల్లో వైభవంగా వైకుంట ఏకాదశి పర్వదిన వేడుకలను నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తును వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. ఏసిపి రవీందర్‌రెడ్డి,సిఐలు వాసుదేవరావు,ఉపేందర్. శ్రీనివాస్‌లు పరిస్థితులను సమీక్షించారు.

## కాంగ్రెస్ కార్యకర్తలుగా పోలీస్ అన్నలు

**ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ;**గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలీస్ అన్నలు కాంగ్రెస్ కార్యకర్తలు గా పని చేశారని ములుగు జిల్లా టిఆర్ఎస్ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి పోలీస అన్నలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన టిఆర్ఎస్ పార్టీఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బడే నాగజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఎన్నికల సందర్భంగా కొంత మంది పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని పోలీసులు నిష్పక్షపాతంగా ఉండకుండా కూనిచేశారని అన్నారు.ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండదని అయితే వచ్చేది మా సర్కార్ అని మీరు ఎక్కడ ఉన్న తీసుకొచ్చి ఇక్కడే పని చేపిస్తా అంటూ ఆమే ఘాటైన హెచ్చరికలు చేశారు.పోలీసులు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలని రాజకీయ ఒత్తిడిలకు లోన వద్దని సూచించారు. అయితే బడే నాగజ్యోతి వ్యాఖ్యలతో ఒక్కసారిగా రాజకీయ వర్గాల్లో కాక రేపుతుంది.ఈ వ్యాఖ్యపై అధికార పార్టీ నేతలు ఇంకా స్పందించక పో గా ఒకవేళ వారు కూడా ఎదురుదాడికి దిగి తే ఈ పంచాయతీ ఎక్కడ దాకా వెళ్తు ం దో చూ డాలి కాగా బడే నాగజ్యోతి చేసిన వ్యా ఖ్యలు జిల్లాలోరాజకీయవేడినిమరింత పెం చాయి.

## నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు :ఎస్ఐ

**ప్రజాపక్షం / వేలేరు :** నూతన సంవత్సరవేడుకల సంధర్భంగా వేలేరు మండల పరిధిలో ఎవ్వరైనా కానీ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని ఎసై ఎ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31రాత్రి నుండి జనవరి 1 వరకు వరకు పోలీస్‌ల ఆద్వర్యంలో పెట్రోలింగ్ చేయడం జరుగుతోందని ఈక్రమంలో డ్రెకెన్ కార్యక్రమం నిర్వహించబడునని ఎవ్వరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినా,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన తీసుకోవడంతో పాటు తీసుకోబడునని ఎక్కడైనా అవాంచనీయ సంఘటనలు జరిగితె వెంటనే 100 డయల్‌తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా ఉండాలి

### సంబరాల పేరుతో రోడ్లపైకి రాకూడదు

### మిల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ బి రమేష్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా ఎవరికి కించపరిచేవిగా, ఇబ్బందులకు గురి చేసేవిగా ఉండరాదని మిల్స్ కాలనీ సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులపై వేడుకల పేరుతో ఏక్ కట్ చేయడం, యువత మద్యం సేవించి బైక్‌పై విన్యాసాలు చేయడం చేయరాదని అలా చేసిన వారు పోలీసుల దృష్టికి వస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. హోటల్స్, రెస్టారెంట్లలో జరిగే సంబరాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతారని డ్రగ్స్, ఇతర నిషేదిత పదార్థాలు వాడిన, సరఫరా చేసిన నిర్వాహులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జరిమానాతో పాటు లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, సైలన్సర్ కఠోర శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయద్దని, అలాగే మహిళల పట్ల కూడా అసభ్యకరంగా ప్రవర్తించరాదని అన్నారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం కోసం 100 కాల్ చేయాలని సూచించారు. వేడుకలు ప్రశాంతంగా జరుపుకొని పోలీసులకు సహకరించాలని కోరారు.

## న్యూ ఇయర్ వేడుకలకు ఎలాంటి అనుమతులు లేవు

### సిఐ వై.సత్యనారాయణ



**కేసముద్రం/ప్రజాపక్షం:**కేసముద్రం సర్కిల్ పరిధిలోని కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాలలోని ప్రజలు పోలీసుల జాగ్రత్తలు పాటించాలని కేసముద్రం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వై.సత్యనారాయణ తెలిపారు. డిసెంబర్ 31, జనవరి 1 న్యూ ఇయర్ సందర్భంగా డిజెలు నిర్వహిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. రోడ్లపై కేకులు కట్ చేయడం, వాహనాలను మద్యం సేవించి అధిక వేగంతో నడపకూడదని, ముఖ్యంగా మైనర్‌లకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని, రోడ్లపై కాకర్సలాంటివి చేయకూడదన్నారు. డిసెంబర్ 31 నుండి జనవరి 01 రోజులలో కేసముద్రం సర్కిల్ పరిధిలో అంతటా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేసముద్రం మున్సిపల్ పరిధిలో మద్యం సేవించి అధిక వేగంతో వాహనాలు నడిపి ఎవరికీ ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు ఆర్ఓబిని డిసెంబర్ 31 రాత్రి 11 గంటలకు మూసివేయడం జరుగుతుందని ప్రజలు గమనించాలని కోరారు. ముఖ్యంగా మద్యం మత్తులో అసభ్యకరంగా వ్యవహరించవద్దని, ముఖ్యంగా ఆడవారి పట్ల గౌరవంగా ఉండాలన్నారు. డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది, కానీ జీవితం కోల్పోతే మళ్లీ తిరిగిరాదన్నారు. ముఖ్యంగా చైనా మాంజా ఉపయోగించినా, విక్రయించినా చట్ట ప్రకారం నేరమన్నారు. పై నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలుంటాయన్నారు.

## శాంతియుతంగా వేడుకలు జరుపుకోండి..

### న్యూ ఇయర్ వేడుకలపై 'సంగెం' పోలీస్‌ల కఠిన ఆంక్షలు

**ప్రజాపక్షం/సంగెం:**నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజలందరికీ సంగెం పోలీస్ శాఖ తరపున ముందస్తు శుభాకాంక్షలు. అయితే, వేడుకల పేరుతో అతిక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని సంగెం సబ్‌ఇన్‌స్పెక్టర్ వంశీ కృష్ణ హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ క్రింది నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

**వాహనదారులకు ముఖ్య గమనిక**

**మద్యం సేవించి డ్రైవింగ్ వద్దు:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాల సీజ్ చేయడమే కాకుండా కఠినమైన కేసులు నమోదు చేయబడతాయి.

**అతివేగం.. ప్రమాదకరం:** వేగంగా లేదా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, రోడ్లపై రేసింగ్ చేయడం పూర్తిగా నిషేధం.

ట్రిపుల్ రైడింగ్ నిషేధం: ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం చట్టరీత్యా నేరం.

**బహిరంగ ప్రదేశాల్లో ఆంక్షలు**

రోడ్లపై హంగామా వద్దు రోడ్లపై గుమిగూడడం, రాస్తా రోకోలు చేయడం లేదా వాహనాలకు అడ్డుగా నిలబడడం చేయరాదు.

**శబ్ద కాలుష్యం:** పబ్లిక్ ప్రదేశాల్లో అధిక శబ్దంతో మ్యూజిక్ సిస్టమ్స్ ప్లే చేయడం నేరం.

**బహిరంగ మద్యం సేవనం:** రోడ్ల పక్కన లేదా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.మీ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదు. బాధ్యతగా వేడుకలు జరుపుకుని, క్షేమంగా మీ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోండి. వేడుకల సందర్భంగా మండలం అంతటా ప్రత్యేక తనిఖీలు, విస్తృత పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా లేదా నిబంధనలు ఉల్లంఘించినా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించడమైనది.

## వరద బాధితులకు పూర్తి స్తాయిలో పరిహారం అందించాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయని 34వ డివిజన్ శివనగర్ బాధితులందరికి నష్ట పరిహారం అందించాలని 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం 34 డివిజన్ శివనగర్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు వరద బాధితులకు పరిహారం పాక్షికంగానే అందిందని పూర్తి స్తాయిలో అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మేము సేకరించిన వివరాల ప్రకారం మరో 100 మంది లబ్దిదారులకు పరిహారం అందాల్సి ఉందని ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన బాధితులు తనకు దరఖాస్తులు అందజేశారని కావున న్యాయమైన బాధితులకు వరద ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం కమిటీ వేశారని, ఆ కమిటీకి డివిజన్ కార్పొరేటర్‌ను చైర్మన్‌గా నియమించారని అదే కమిటీచే వరద బాధితుల నిజమైన లబ్దిదారుల నివేదికను తయారు చేయించాలని అప్పుడే నిష్పక్షపాతికంగా సమాయం అందుతుందని ఆయన అన్నారు. డబుల్ బెడ్రూం మంజూరు గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి లబ్దిదారులు దరఖాస్తులు అందజేశారని వాటిలో కొందరికి ఎంపిక చేయడం జరిగిందని అవి అర్హులైన వారి వేనా, కాదా అని విచారణ జరిపించి నిజమైన లబ్దిదారులకు డబుల్ బెడ్రూంలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శివనగర్‌లో అండర్ డక్ట్ నిర్మానం చేపడుతున్న తరుణంలో 9 మంది ఇల్లు కోల్పోయారని అందులో 4గురు ఎస్‌సిలు, 3గురు మైనార్టీలు, ఇద్దరు బిసిలు ఉండగా వీరికి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు అయ్యి ఉన్నాయని, జిల్లా కలెక్టర్ దగ్గర అందుకు సంబంధించిన లిస్టు ఉన్నందున వారికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చి వెంటనే వారికి అందజేయాలని కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. తనకు అందిన వరద బాధితుల ఆర్థిక పరిహారం లిస్ట్ ఖిలా వరంగల్ మండల తహసీల్దారు ఇక్బాల్‌కు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/ కమలాపూర్:**కమలాపూర్ సిఐ హరికృష్ణ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రజలకు భగవంతుని ఆశీస్సులు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు చేకూరాలని, పాడి పంటలు పండి ప్రజలంతా సుఖవంతమైన జీవితాన్ని పొందాలని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి ఎవరైనా ప్రజలను ఇబ్బందులు పెట్టిన, న్యూసెన్స్ క్రియేట్ చేసిన, తాగి వాహనాలు నడిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉద్యాన పంటలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ

జిల్లా హార్టికల్చర్ అధికారి ఎ.సునీల్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లి గోరి మండల పరిధిలోని నిజాంపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి గోరి గ్రామాల రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ.. అరటి, బొప్పాయి, మామిడి, జామ వంటి ప్రధాన ఉద్యాన పంటలలో అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు పద్ధతులు, పంట సంరక్షణ, నీటిపారుదల సాంకేతికాలు, పంటల దిగుబడి పెంపు చర్యలపై రైతులకు మార్గదర్శకత్వం చేశారు. జిల్లా ఉద్యాన శాఖ ద్వారా అమలవు తున్న పథకాలు, సబ్సిడీలు, నర్సరీలు, డ్రిప్ ఇరిగేషన్, ఐపిఎం, పంట కోత తర్వాత నిల్వ మార్కెటింగ్ సౌకర్యాలపై పూర్తి వివరాలు అందజేయబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి.సారయ్య రైతులతో మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల గురించి, పంటల నిర్వహణలో రైతులు అనుసరించాల్సిన చర్యల గురించి వివరించారు. ముఖ్యంగా ఎరువుల సరైన వినియోగం, యూరియా సరఫరా, దాని పంపిణీ విధానం, సమయానికి రైతులకు అందేలా తీసుకుంటున్న చర్యలపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. రైతులు మట్టిపరీక్ష, సరైన ఎరువుల సమతుల్యత, మరియు పంట ఖర్చులను తగ్గించే పద్ధతులపై కూడా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈడిపి ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఖాదర్ బాషా, రైతులకు అంతర్జాతీయ వ్యవసాయ ఎగుమతులపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఉద్యాన విస్తరణ అధికారి జీవన్, నిజంపల్లి సర్పంచ్ సునీత రవీందర్, ఉప సర్పంచ్, వర్ధినేని రాజేశ్వర్ రావు, గాంధీనగర్ ఉప సర్పంచ్ వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి గోరి ఉప సర్పంచ్ సురబోయిన రవీందర్, రైతులు సదయ్య, రాజమొగిలి, రాంబాబు, రఘుపతి,లింగమూర్తితదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో కొడకండ్ల విద్యార్థినికి సిల్వర్ మెడల్



**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఈ నెల 29న పెద్దపల్లి జిల్లా గోదావరి ఖనిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలో భాగంగా ఎస్జీఫ్ఐ అండర్ 17 బాలికల విభాగంలో మండల కేంద్రానికి చెందిన గురుకుల కళాశాల విద్యార్థిని శ్రీహరిని అత్యంత ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనితోపాటు ఇటీవల ములుగులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 19 బాలికల విభాగంలో కూడా శ్రీహరిని పాల్గొని అక్కడ కూడా సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్కుమార్ తెలిపారు. సిల్వర్ మెడల్ సాధించిన శ్రీహరినికి కళాశాల ప్రిన్సిపల్తోపాటు అధ్యాపకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం / వేలేరు :** కుల,మత భేదాలు తగవని ప్రజలందరూ సమానమేనని జిల్లా సివిల్దార్ హెడ్ కోమి, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎస్ఐ ఎ సురేష్ అన్నారు. మంగళవారం వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి గ్రామంలో సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సామరస్యంగా కలిసిమెలిసి ఉండాలని భారత రాజ్యాంగం ప్రకారం ప్రతిఒక్కరికీ హక్కులు కల్పించబడ్డాయని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచ్ బత్తుల శ్రీనివాస్,ఎంఆర్ఒ కోమి,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న, ఎంఇఒ మొగిళిచెర్ల చంద్రమౌళి,డా,నవీన్కుమార్, మండలవ్యవసాయ శాఖఅధికారి కవిత, ఎపిఎం అనిత, ఎస్ఐ సురేష్,హెఇఒ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సురేందర్,జిపిఒ రవీందర్,ఉపసర్పంచ్ గ్రు అఖిల,గ్రామకార్యదర్శి ఉమకేశ్వర్ వార్డు సభ్యులు గ్రామస్తులు వివిధశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్లో అభివృద్ధి శూన్యం

నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట డివిజన్లో అభివృద్ధి శూన్యంమాని, బిఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్లు నిధులు తీసుకొస్తే వాటిని పూర్తిగా నిలిపివేశారని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. నర్సంపేట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి చేయకనే సర్పంచ్ లు ఓడిపోయారని, టెండరు ద్వారా కాంట్రాక్ట్ పట్టి డబ్బులు సంపాదించడం తప్ప నియోజకవర్గం అభివృద్ధి మాత్రం చేయలేదన్నారు. అధికారపార్టీ కాంగ్రెస్ నాయకుల దందాలు అరాచకాలు, పెరిగయని, అరుగ్యారంటి లతో , ఇందిరిమ్మ ఇండ్ల తో ప్రజలను మోసం చేశారని, నర్సంపేట డివిజన్లో బిఆర్ఎస్ పార్టీవారే మేజర్ గ్రామ పంచాయతీలలో సర్పంచ్లు ఎక్కువ వచ్చాయని, ఎంత ఖర్చు పెట్టిన ,ముఖ్యమంత్రి సభ ద్వారా ప్రచారం నర్సంపేట లో చేసిన కాంగ్రెస్ సర్పంచులు గెలవలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు భూదందాలు మొరం, దందాలు, సెటిల్మెంట్ చేసుడు తప్ప నర్సంపేటలో అభివృద్ధి మాత్రం జరుగడంలేదన్నారు. సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు గొప్ప విజయాన్ని ఇచ్చి ఆశీర్వదించిన్నారు. నర్సంపేటలో ముఖ్యమంత్రి వచ్చి ప్రచారం చేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించలేదని, రానున్న మునిసిపాలిటీ ఎన్నికలలో కూడా పట్టణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాంట్రాక్టర్ గా మాత్రమే పనిచేస్తున్నాడని, బిల్లులకోసం ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చుట్టూ, మంత్రుల చుట్టూ తిరుగుతున్నాడని, కేవలం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఏజెన్సీ చేసినా పనులకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని, రెండు సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి నిధులు తీసుకురాలేదని, సర్పంచ్ ఎన్నికలలో గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో లబ్ది పొందిందని, వెంటనే ఇందిరమ్మ ఇళ్లను హామీ ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు నాగెల్లి వెంకటనారాయణ, నల్ల మనోహర్ రెడ్డి, రాయిడి రవీందర్రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి,నామాల సత్యనారాయణ. గోనెల యువరాజ్, మచ్చిన నర్సయ్య, నాగిశెట్టి ప్రసాద్, పైన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్ లేకుండా యూరియా పంపిణీ

పల్లా సుందర్ రాంరెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ ద్వార యూరియా కొనుగోలు విధానం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా బస్తాలు సరఫరా చేయడం చేతకాని రేవంత్ సర్కార్ రైతులకు యూరియా సరఫరా యాప్ ద్వారా కాకుండా నేరుగా సులభంగా చేయాలి. యాప్ వల్ల కలిగే ఇబ్బందులను తొలగించి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వీడనాడి వ్యవసాయానికి మద్దతుగా నిలవాలన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఉద్యోగ మేళా ప్రారంభం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం ఉద్యోగ మేళాను మంగళవారం కళాశాల ఎంబిఏ విభాగంలో నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగ మేళాలో కే–12 టెక్నోవిజన్, అనుదీప్ ఫౌండేషన్ సంస్థలు పాల్గొని పేరెంట్ రిలేషన్ ఆఫీసర్ తదితర ఉద్యోగాల కోసం ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళా మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు కొనసాగుతుందని, అర్హత కలిగిన డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉద్యోగ కల్పన సహాయ కేంద్రం సంచాలకులు డాక్టర్ జితేందర్, సంబంధిత సంస్థల అధికారులు, అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్ డాక్టర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** సివి రామన్ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ఏవివి విద్యాలయాల ప్రాంగణంలో వరంగల్ జిల్లాలోని 13 మండలాల నుండి మండల స్థాయి టాలెంట్ టెస్ట్లో గెలుపొందిన విద్యార్థులకు, జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఫోరం అధ్యక్షులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మెత్తింటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కావటి కనకయ్య, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ చందా విజయకుమార్లచే జ్యోతి ప్రజ్వలన ప్రారంభోత్సవంతో కార్యక్రమం మొదలై, జిల్లా నుండి 100 మంది విద్యార్థిని విద్యార్థుల వరకు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్టులో విజేతలుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులు హైదరాబాద్లో జరగబోయే రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్కు ఎంపిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా మోడల్ స్కూల్ కెజిబివి రెసిడెన్షియల్ గురుకులాల, మైనార్టీ విద్యాసంస్థల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు 50 మంది పాల్గొన్నారు.

## పిడిఎస్యు రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం / వరంగల్ :** జనవరి 5, 6, 7 తేదీలలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు పిలుపు నిచ్చారు. వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5వ తేదీన ఉదయం 11 గంటలకు హన్మకొండ ఏకశిలా పార్కు నుండి ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం వరకు, విద్యార్థి ప్రదర్శన ఉంటుందని అనంతరం ఆడిటోరియం ఆవరణలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభకు పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్వి శ్రీకాంత్ అధ్యక్షత వహిస్తారని, సినీ నటుడు దర్శక నిర్మాత ఆర్.నారాయణ మూర్తి పిడిఎస్యు ఉమ్మడి ఏపీ పూర్వ అధ్యక్షులు పి. ప్రసాద్, సాధినేని వెంకటేశ్వరరావు, పూర్వ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు వి.సంధ్య, పిడిఎస్యు జాతీయ నాయకులు పి.మహేష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు ప్రసంగిస్తారని వారు తెలిపారు. అనంతరం అరుణోదయ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 6 7 తేదీలలో వరంగల్ లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థి వివిధ వర్గాల ప్రజానీకమును వారి కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహాసభల ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్ ,బండి కోటేశ్వరరావు ,బన్న నర్సింగం లు,పి డిఎస్ యు వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్ ,మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదులు చేయండి : సర్పంచ్

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని కమ్మరిపేట గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన పాలక వర్గం సమావేశం అభిప్రాయం మేరకు గ్రామసర్పంచ్ జోడుముంతల కిరణ్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల పెట్టెను ప్రారంభించారు.ఈసందర్భంగా సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఫిర్యాదు పెట్టెలో సలహాలు,సూచనలు,ఫిర్యాదులు వ్రాసి వేయాలని అలా వ్రాసిన వాటిని పరిశీలించి సబంధిత శాఖల ద్వారా తక్షన పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు. సర్పంచ్ జోడుముంతల కిరణ్,ఉపసర్పంచ్ చిలుపూరి సూర్యనారాయణ,గ్రామకార్యదర్శి సౌజన్య,వార్డు సభ్యులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

### జిల్లా ఎస్పి సిరి శెట్టి సంకీర్త్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లావ్యాప్తంగా 31 డిసెంబర్ రాత్రి నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించుకునే వేడుకలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజలకు సూచించారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించాలని ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సంద ర్భంగాశాంతిభద్రతలకు భంగం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా, భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు చట్టవిరుద్ధమని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారిపై మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. పోలీస్ అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, బహిరంగ కార్యక్రమాలు నిర్వహించరాదని, జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని గుర్తు చేశారు. ప్రైవేట్ ఈవెంట్లు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా పోలీస్, ఎక్సైజ్ శాఖల అనుమతులు పొందాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాల్లో స్పీకర్లు, సౌండ్ బాక్సులు, మైక్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలంటే పోలీస్ అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. యువత నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుని, పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** నూతన సంవత్సర వేడుకనల సందర్భంగా నిబందనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్సై పవన్ కుమార్ మంగళవారం ప్రకటనలో హెచ్చరించారు.ఈ సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా నలుగురు డిజే యజమానులను బైండోవర్ చేసినట్లు తెలిపారు.డిసేంబర్ 31 రాత్రి వేడుకల పేరుతో నిబందనలు అతిక్రమించరాదని అతి శబ్దాలతో డిజేలు ఏర్పాటు చేసి ప్రజలకు,రోగులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై కేకులు కట్ చేసి కేకలు వేస్తూ,మద్యం సేవించి బైకులు నడపడం లాంటివి చేస్తే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు,శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

## వరికెలా కిషన్ రావుకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నడికూడ :** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా వరంగల్ అధ్యక్షులు వరికెల కవిత కిషన్ రావు దంపతుల 25 వసంతోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వారికి శాలువతో సత్కరించి కేక్ కటింగ్ అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నడికూడ మండల ఆరె సంఘం అధ్యక్షులు లోకటి నగేష్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, రైతు హక్కుల కోసం పోరాడిన కవిత కిషన్ రావు దంపత్యజీవితంలో 25 సంవత్సరాల ప్రేమ, సహకారం, ఐక్యత అందరికి అద్దం కట్టిన ఆదర్శం అన్నారు. రైతు రక్షణ సమితి కార్యక్రమాల్లో కవిత అమితమైన సహకారం అందించారని,ఈ దంపతుల సేవలు అమోఘమని ఈ దంపతులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

## చైనా మాంజా వినియోగం నిషేధం

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండల మండలంలో మాంజా వినియోగం, విక్రయం, కొనుగోలు పూర్తిగా నిషేదమని నెక్కొండ పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిషేధాన్ని ఉల్లంఘిస్తూ మాంజాను అమ్మినా, కొనుగోలు చేసినా, పతంగిలు ఎగురవేసినా సంబంధిత వ్యక్తులపై కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్‌లు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాంజా కారణంగా మనుషుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుండటమే కాకుండా పక్షులు, జంతువులు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, యువత, పిల్లలు మాంజా పతంగులను ఎగురవేయకుండా జాగ్రత్త వహించాలని పోలీసులు సూచించారు. మాంజా వినియోగంపై నిఘా మరింత కఠినతరం చేస్తున్నామని, ఎక్కడైనా అక్రమ విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం అందితే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని నెక్కొండ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు

**ప్రజాపక్షం/కాటారం:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా సరఫరా చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ని ఎరువుల డీలర్‌లే ఔట్లను ఏడిఏ శ్రీపాల్‌తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా నిల్వలను ఫిప్స్ యాప్ ద్వారా ధృవీకరించారు.స్టాక్ రిజిస్టర్‌లు,విక్రయ వివరాలు,బిల్లింగ్ ప్రక్రియలను పరిశీలించి ప్రభుత్వం ద్వారా జారీ చేసిన నిబందనలను ఖచ్చితంగా పాటించాలని సూచిచారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు.ఎరువల అక్రమ నిల్వలు,అధిక ధరలకు విక్రయాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వరిధాన్యం డబ్బులు ఇవ్వరా?



**ప్రజాపక్షం/ములుగు:** కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తూ రైతులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. అప్పటి నుండి ఇప్పటి వరకు రైతులకు పండించే పంట గిట్టుబాటు ధర ఇస్తూ సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో వేయడంతో 72 గంటల్లో రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులను వేస్తామని ప్రభుత్వం చెప్పింది. అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యమా, కొనుగోలుదారుల నిర్లక్ష్యమా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు వారం పది రోజులు అయినా గాని ధాన్యం లారీలల్లో ఎగుమతి అయినా కానీ ఇప్పటి వరకు కూడా డబ్బులు పడడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులను ఇబ్బంది చేయకూడదని చెప్పినప్పటికి ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ధాన్యం కొనుగోలుదారులు ఇష్టం వచ్చినప్పుడు డబ్బులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు నిర్లక్ష్యమా, కొనుగోలు దారుల నిర్లక్ష్యమా అని రైతులకు ప్రశ్నగా మిగిలింది. మరల రబీ పంటకు సమాయత్తమవుతున్న తరుణంలో ఇంత వరకు డబ్బులు రాలేదని, కొంత మంది రైతులు ముందస్తు ఖరీఫ్ పంటకు అన్ని తయారు చేస్తున్నప్పటికి నిరుపేద కుటుంబాలకు చెందిన రైతులు మాత్రం ఖరీఫ్ పంట ధాన్యం డబ్బులు పడలేదని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా రైతులను ఇబ్బంది చేయకుండా అధికారులు 72గంటల్లో ప్రభుత్వం చెప్పినట్లు రైతుల ఖాతాలలో డబ్బులు వేయాలని లేనిపక్షంలో అధికారులను నిలదీస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

## యూట్యూబర్ వల్ల హిందువుల మనోభావాలకు గాయం



**ప్రజాపక్షం/మంగపేట:**మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులు మూతి రవి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సెంటర్ వద్ద ఇటీవల ప్రసారమైన నా అన్వేష్ యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీజేపీ యువమోర్చా పార్టీ నాయకులు సుమారు గంటసేపు రోడ్డు ఫై నిరసన కార్యక్రమం చేపడుతూ అన్వేష్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. మండల అధ్యక్షులు రావుల జానకిరావు రామిడి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, యర్రంగాని వీరన్ కుమార్, కట్టుకోజు ప్రశాంత్, నిడదవోలు శ్రీనివాస్, మూతి తిరుపతి, రామటెంకి సందీప్, కోగుశేఖర్, తోలెం శంకర్, ఇండ్ల నరసింహారావు, కాక శేఖర్, లక్ష్మి, జైపాల్ రెడ్డి, ప్రభాకర్, రాంబాబు పాల్గొన్నారు.

## రైతులందరికీ యూరియా ఇస్తాం

### మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల కేంద్రంలో ప్రతి రైతుకు యూరియా అందజేయడం జరుగుతుందని యూరియా యాప్ అందుబాటులోకి వచ్చేవరకు గ్రామాల వారీగా యూరియా పంపిణీ రోజు వారీగా జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీనువాస్‌రావు తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో యూరియా స్టాక్ నిలువల గురించి మీడియాతో మాట్లాడారు గూడూరు మండలంలో యూరియా స్టాక్ నిలువల కోడతా లేకుండా రైతులందరికి యూరియా ఇవ్వడం జరుగుతుందని ప్రస్తుతం రోజు వరకు మన గూడూరు మండలంలోని 150 మెట్రిక్ టన్నుల యూరయా అందుబాటులో ఉందని సాంకేతిక కారణాల వలన యూరియా అందుబాటులో లేదని అది అమల్లోకి వచ్చేంతలోపు యూరియా పంపిణీ అనేది జరుగుతూ ఉందని అన్నారు. మీ గ్రామాల్లో రైతులందరికి ఒక రోజు ముందుగా ఆ సమాచారాన్ని తెలియజేస్తామని అప్పటివరకు రైతులందరూ రైతువేదికల వద్ద సోసైటీల వద్ద గుమ్మిపూడి ఉండద్దని సమయం అన్న పాటించాలని అన్నారు.ఈకార్యక్రమంలో తాహశీల్దార్ నాగభవాని వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ గూడూరు సిఐ సూర్యప్రకాష్ ఎస్సై గిరిధర్‌రెడ్డి ఎంపీడివో సత్యనారాయణ క్లస్టర్ విస్తరణ అధికారులు గ్రామసంచాయతీ కార్యదర్శులు గ్రామాలు జిపిఓలు పాల్గొన్నారు.

## వెంగంపేట అన్ని విధాలుగా అభివృద్ధి

**ప్రజాపక్షం/గూడూరు:** వెంగంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని డియల్‌పీవో స్వరూప అన్నారు. మంగళవారం వెంగంపెట గ్రామపంచాయతీని సందర్శించిన ఆమే గ్రామంలో తిరుగుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కృషి చేయాలని రోడ్లు సైడ్ కాలువలు ఎప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. భవిష్యత్తులో వెంగంపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామాంగా తీర్చిదిద్డడానికి పాలకవ ర్గం పని చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనం కిడ్స్‌పార్క్‌లో కలియ తిరుగుతూ పార్కులో ఉన్న చెట్లు గౌతమ బుద్ధ విగ్రహం చిన్న పిల్లల ఆట వస్తువులు చూసి పళ్ళు ప్రకృతి వనం చాలా బాగుందని గీతాభించారు. సత్య హరిచంద్ర విగ్రహాలు సిసిరోడ్లు బాగున్నాయ ని ఇదే స్ఫూర్తి ఉత్సాహంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని దాని కోసం అధికారుల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. గ్రామ సర్పంచ్ గుగులోత్ జవహర్ ఉపసర్పంచ్ విఘ్ను కార్యదర్శి వాసం స్వరూప కరోబార్ మూడు నవీన్ సిబ్బంది పాల్గోన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట నిబంధనలకు లోబడి జరుపుకోవాలని ఎస్ఐ టివిఅర్ సూరి అన్నారు. నూతన సంవత్సరం వేడుకల సందర్బంగా ఎస్ఐ టివిఅర్ సూరి మాట్లాడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 31 సాయంత్రం నుంచే మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు చేయడం టపాకాయలు వెలిగించడం బైక్ రేసింగ్‌లు చేయడం చట్ట ప్రకారం నేరం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సూరి ఓ ప్రకటనలో తెలిపారు.

## క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదం

### డిఎస్‌పి సూర్యనారాయణ



**ప్రజాపక్షం/కాటారం:** క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయని కాటారం డిఎస్‌పి సూర్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా అథ్లెటిక్స్ అసోషియోషన్ ఆధ్వర్యంలో క్రాస్ కంట్రీ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారుజనవరి 2న హైదరాబాద్‌లో జరిగే పోటీలకు విద్యార్థుల ఎంపిక జరిగిందని అన్నారు. అథ్లెటిక్ జిల్లా అధ్యక్షుడు పంతకాని సమ్మయ్యకార్యదర్శి పూతల సమ్మయ్య పాల్గొన్నారు.

# సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

## పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని, ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరీటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని, ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్ల వారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని, వేగంగా వాహనాలు నేడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని, పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## నట్టల నివారణ మందులు

**ప్రజాపక్షం/ కమలాపూర్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందించే ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర మానిటరింగ్ అధికారి ఏడి డాక్టర్ దేవేందర్, హన్మకొండ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వై. రాధాకిషన్ పర్యవేక్షించి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైనా కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ 1130 గొర్రెలు, 155 మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ సతీష్ సంబంధించిన అధికారులు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ నోరులేని జీవులకు మెరుగైనా వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్, డాక్టర్ బాలకృష్ణ, ఎల్ఎస్ఏ సుమన్, ఓఎస్ గట్టయ్య, గోపాలమిత్ర సాధిక్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ క్లబ్ అధ్యక్షుడిగా అవార్డు అందుకున్న సురేశ్

**ప్రజాపక్షం/తొర్రూరు :** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320ఎఫ్ ఆధ్వర్యంలో శాయంపేట లయన్స్ భవన్‌లో బెస్ట్ అవార్డులను అందజేయగా టీచర్స్ క్లబ్ బెస్ట్ అధ్యక్షులుగా అవార్డును అందుకున్నారు. 2024, 2025 సంవత్సరంలో చింతల సురేశ్ టీచర్స్ క్లబ్ అధ్యక్షులుగా పని చేసిన కాలంలో చింతల సురేశ్ చేసిన వివిధ సేవా కార్యక్రమాలకు బెస్ట్ క్లబ్ అధ్యక్షుడుగా అవార్డును స్వీకరించారు. ఈ అవార్డును చింతల సురేశ్, కుందూరు వెంకట్‌రెడ్డి, ప్రస్తుత గవర్నర్ చంద్రశేఖర ఆర్య, ఎవీడీజీ నరహరి సుధాకర్‌రెడ్డి, ఎస్‌విడి జి.పుట్ట హరికిషన్‌రెడ్డి, పీడీజీలు కుందూరు రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, పలువురు జిల్లా లయన్స్ ప్రతినిధుల చేతుల మీదుగా చింతల సురేశ్ అవార్డును అందుకున్నారు. తొర్రూరు టీచర్స్ క్లబ్‌కు బెస్ట్ గ్లోబల్ సర్వీస్ ఆక్టివిటీ అవార్డు, డిస్టిక్ బెస్ట్ రూరల్ క్లబ్ బ్యానర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర ఆర్య, కుందూరు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో తొర్రూరు టీచర్స్ లయన్స్ క్లబ్ వివిధ రకాల సేవా కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు, డయాబెటిక్, హెల్త్ క్యాంపులు, ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సామాగ్రి, అవసరార్థులను ఆదుకొవాలి.జిల్లా లయన్ లీడర్స్ హబీబ్, టి.వెంకట్‌రెడ్డి, పి.కిరణ్‌కుమార్, రేగూరి వెంకన్న, వి.శారద, దామెర సరేశ్, చిదిరాల నవీన్‌కుమార్, నాగవాణి, టీచర్స్ క్లబ్ ప్రస్తుత అధ్యక్షుడు ఎద్దు వెంకన్న, కోశాధికారి తోట రమేశ్,పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు ఎస్ఎఫ్ఐ పోరాటం

## విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** దేశంలో విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించడం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సంవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ సకినాల వికాస్ ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ, భారత విద్యార్థి ఫెడరేషన్ 1970 సంవత్సరంలో కేరళలోని రాష్ట్రంలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో అధ్యయనం పోరాటం నినాదంతో డిసెంబర్ 29 30 31 తేదీలలో 5 మంది తోటి ఏర్పడి నేడు దేశంలోనే 30లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందని, నేడు దేశంలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన శాస్త్రీయమైన, ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ నాయకురాలు కావ్య కార్తీష, ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీ సభ్యులు రఘు, చరణ్, గణేష్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## లీడ్ చాంపియన్స్‌లో గుడ్ మార్నింగ్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని గుడ్ మార్నింగ్ విద్యార్థులు లీడ్ చాంపియన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి అర్హత సాధించినట్లు పాఠశాల చైర్మెన్ ఎంఎం శశి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.ప్రపంచంలోని టాప్ 3 వ విద్యా సాధనాల్లో ఒకటైన లీడ్ గ్రూప్స్ వారి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించే లీడ్ చాంపియన్స్‌లో దేశంలోని 250 పాఠశాలలకు సంబందించిన 3వేల మంది విద్యార్థులు పాల్గొనగా గుడ్ మార్నింగ్ పాఠశాల నుండి 33 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. పాఠశాల విద్యార్థులు అద్వియత్ కేజే,శ్రీవత్స,ఎస్ సాయి చరణ్‌లు టాప్ 10లోనిలిచి అద్భుత ప్రదర్శన కనబర్చగా వీరిలో శ్రీవత్స జాతీయ స్థాయి ఫైనల్స్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పెద్దస్థాయిలో నిర్వహించిన చాంపియన్స్‌లో మహాదేవపూర్ నుండి జాతీయ స్థాయికి అర్హత సాధించడం గర్వకారణమని, మహాదేవపూర్ మారుమూల గ్రామం నుండి జాతీయ స్థా యిల వేదికపై ప్రదర్శించే అవకాశం లభించడం అభినందనీయమని, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహాకారంతో ఇంతటి ఘనత సాధ్యమైందని తెలిపారు.

## ఒసిల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

### ఒసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఓసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో 2026 జనవరి 11న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే ఓసీల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జి.జయపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్‌లో ఓసీల సింహగర్జన భారీ బహిరంగ సభ పోస్టర్లను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఓసీ జేఏసీ నాయకుడు ముద్దం విక్రంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఓసీల సమస్యల పరిష్కారం కావాలంటే ప్రతీ ఒక్కరూ ఐక్యతతో ఉంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఓసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ స్థాయిలో ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటుతో సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. ఓసీ, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాల పరిమితి పెంచాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90మార్కుల నుండి 70మార్కులకు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి నడిపెల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు చిలుపూరి ప్రతాప్‌రెడ్డి, తొర్రూరు ఓసీ జేఏసీ సభ్యులు డాక్టర్ రాజేందర్‌రెడ్డి, ప్రొద్దుటూరి గౌరీశంకర్, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, మచ్చ సురేశ్, ఎన్నమనేని శ్రీనివాసరావు, కందాడి అచ్చిరెడ్డి, కేతిరెడ్డి నరేశ్‌రెడ్డి, రేవూరి వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తమ్మెర వీరభద్రరావు, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, సొంటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సామ రాంమూర్తి, మోహన్‌రెడ్డి, సదాశివరావు, ఇమ్మడి రాంబాబు, చౌడవరపు రాము, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/నడికూడ :** న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని హద్దు దాటితే చర్యలు ఉంటాయని పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ మి మ్మల్ని నమ్ముకుని ఉన్న కుటుంబం ఉంది కావున మద్యం తాగి వాహనాలు నడపవద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉంటాయని,ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు గురి చేయరాదని, వారి వారి ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. నూతన సంవత్సరాన్ని శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## చదువు, క్రీడలు రెండూ ముఖ్యమే: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** చదువు, క్రీడలు రెండూ ముఖ్యమేనని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ధర్మకంచ మినీస్టేడియంలో జిల్లాస్థాయి పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థుల క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన, జాతీయ పతాకావిష్కరణ చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎంశ్రీ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని వాటితో విద్యార్థులు లబ్దిపొందాలని, చదువుతోపాటు ఆటలు కూడా బాగా ఆడాలని, చదువు, ఆటలు రెండు ముఖ్యమేనన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, సీఎంవో నాగరాజు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ గొర్సింగ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** ప్రాణాలు అతి ముఖ్యమని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. స్థానిక ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో మంగళవారం రోడ్డు భద్రత, ప్రమాద నివారణలపైన ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్ ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. సెల్ మాట్లాడుతూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దని అలాగే మితిమీరిన వేగంతో వాహనాలను నడపవద్దని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటున్నట్లు గమనిస్తే తమకు సమాచారం అందిస్తే రూ.10వేలు రివార్డ్ ఇస్తామన్నారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పాలకుర్తి ఎస్ఐ డి పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31న జిల్లాలో డీజేలు నిషేదించబడ్డాయని నిబంధనలు ఉల్లంఘిస్తే పరికరాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు విధించడం జరుగుతుందన్నారు. కుటుంబ సభ్యులతో శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని సూచించారు.

## వైకుంఠ ఏకాదశి పూజలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**వైకుంఠ ఏకాదశి సందర్భంగా భూపాలపల్లి మంజూరు నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో చిట్యాల మండలం లోని నైన్పాక గ్రామంలోని నాపాక సర్వతోభద్ర స్వామి దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం

**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో బాల కార్మికు వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందని కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు, ఆపరేషన్ స్మైల్ 12 లో భాగంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధి వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల అధికారులు పోలీసులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం అదనపు డీసీపీ ఎన్ రవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ,యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, స్కోప్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.గత ఆపరేషన్ స్మైల్ ముష్కాన్ కార్యక్రమం ద్వారా 339 బాలలను రెస్క్యూ చేసినామని, 26 ఎఫ్ఐఆర్ లు, 160 ఐఆర్ లు నమోదు చేశామని అన్నారు.పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు.కార్యక్రమంలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద,ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి చైర్పన్ లు ఉప్పలయ్య, వసుధ, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్,జిల్లా బాలల పరిరక్షణ అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, ఎల్ రవికాంత్, ఉమా, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్స్ ఎస్ భాస్కర్, కల్పన, ఏహెచ్‌టియు రవికుమార్, ఎస్ఐలు సుధాకర్, భాగ్యలక్ష్మి , ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ జన్ను క్రాంతి, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జమున,డివిజన్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు



# యూరియా బుకింగ్ యాప్ రైతులకు సులభం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** యూరియా పంపిణీ చేయడంలో యూరియా బుకింగ్ యాప్ రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.యూరియా యాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలను కలెక్టర్ స్టేషన్‌ఘన్‌పూర్‌లోని పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి ఫర్టిలైజర్ బుక్కింగ్ యాప్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయ కేంద్రం నుండైనా యూరియాను సులభంగా బుక్ చేసుకోవచ్చన్నారు.రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్ఏవోలు, ఏఈవోలు, ఎరువుల డీలర్లకు ఆదేశాలు జారీ చేసారు. జనగామ జిల్లా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజలో ఉందని, కేవలం 8 రోజులలో 70452 యూరియా సంచులు యాప్ ద్వారా బుక్ అయ్యిందన్నారు.డీలర్లకు యాప్ ద్వారా బుకింగ్ ఐడీతో వచ్చిన రైతుకు వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయాధికారి అంబికా సోని, తదితరులున్నారు.

# సర్పంచ్‌ని సన్మానించిన చిత్ర కళాకారులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల చిత్ర కళాకారులు సర్పంచ్ అల్వాల నర్సింగరావును, వార్డు మెంబర్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కృషి చేయాలన్నారు. ఆర్టిస్టులకు మండల కేంద్రంలో ఒక భవనం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అజంత ఆర్ట్స్ చందు, నవీన్ ఆర్ట్స్ నవీన్, సూర్య ఆర్ట్స్ సురేష్, ఆర్కె ఆర్ట్స్, సాయి ఆర్ట్స్ సాయి పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ :** న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని డీసీపీ రాజమహేంద్రనాయక్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు, యువత, వాహనదారులు చట్టాన్ని గౌరవించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. డిసెంబర్ 31 రాత్రి నుండి జనవరి 1 ఉదయం వరకు అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నాకబందీలు, వాహన తనిఖీలు, గస్తీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రగ్,అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం మోపే ఆలోచనతో మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేస్తామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు, కోర్టు కేసులు చేస్తామన్నారు. న్యూ ఇయర్ పేరుతో డ్రగ్స్ వినియోగం, సరఫరా నిల్వలు ఏమాత్రం సహించబోమన్నారు. హోటల్లు, పబ్‌లు, లాడ్జీలు ఫంక్షన్ హాల్స్, బహిరంగ ప్రదేశాలలో ప్రత్యేక డ్రగ్స్ తనిఖీలు నిర్వహిస్తామని, డ్రగ్స్ కేసులో పట్టుబడితే ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదుచేస్తామన్నారు. యువత బైక్ రైడర్లకు వెల్లొద్దని, త్రిపుల్ రైడింగ్ చేయొద్దని, హెల్మెట్‌లు తప్పక ధరించాలని, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. రోడ్లపై గుంపుల గుపులుగా ఉండొద్దని, ప్రజా స్థలాలలో గొడవలు, అసభ్య ప్రవర్తన, శబ్ద కాలుష్యం చేయొద్దన్నారు. న్యూ ఇయర్ పేరుతో చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా కందిక చెన్న కేశవులు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఎఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, నెక్కొడ మండల సిపిఐ కార్యదర్శి కందిక చెన్నకేశవులు జన్మదిన వేడుకలు నెక్కొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రేణులు, ఆయన క్లాస్‌మేట్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు ప్రజాసేవ, కార్మిక హక్కుల పరిరక్షణలో చేసిన కృషిని కొనియాడారు. జన్మదిన వేడుకలు ఐక్యతకు ప్రతీకగా మారాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# విదేశాలలో ఉద్యోగాలు

**ప్రజాపక్షం/జనగామ:** తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జర్మనీలో నర్సులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధిని కల్పించినున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి సాహితి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నమోదు పొందిన రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా అర్హత కల్గిన నర్సులకు జర్మన్ భాషా శిక్షణను ఉచితంగా అందించి, జర్మనీలో పేరొందిన ఆస్పత్రిలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.అర్హత కల్గిన అభ్యర్థులు కనీస వయస్సు 22 నుండి 38 సంవత్సరాలు, విద్యార్హత బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎమ్, క్లినికల్‌లో 1 నుండి 3 సంవత్సరాలు అనుభవం ఉండాలన్నారు. శిక్షణను పూర్తి చేసిన తర్వాత జర్మనీలో స్టాఫ్ నర్స్‌గా నియామకం జరుగుతుందని, నెల వేతనం సుమారు రు.2.5లక్షల నుండి 3లక్షల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరాల కోసం ఫోన్ నెంబర్: 9440051581కు సంప్రదించాలన్నారు.

# ఎమ్మెల్యే పల్లాపై విమర్శలు అర్థరహితం




**ప్రజాపక్షం/జనగామ :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల విమర్శలు అర్థరహితమని ఆ పార్టీ నాయకులు మండిపడ్డారు. మంగళవారం జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్దల నర్సింగరావు, బాల్దె సిద్దులు, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, ఇర్రి రమణారెడ్డి మాట్లాడారు. ఈనెల 28న పల్లా రాజేశ్వర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితి ఎన్నికలలో బీఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లకు సన్మానం చేచడంతోపాటు వారు చేపట్టాల్సిన పనులను వివరించి అభినందనలు తెలుపడం జరిగిందన్నారు.ప్రతాపరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తే రెండేళ్లు అవుతున్నా గానుగుపహాడ్ బ్రిడ్జి నిర్మాణం ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి అనుచరుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని కొమ్మూరి ప్రతాపరెడ్డి నిత్యం దొంగ ఓట్లతో గెలిచాడని పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. దొంగ ఓట్లు ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి 15వేల ఓట్లతో గెలిచాడని ఇటీవల పంచాయితి ఎన్నికలలో కూడా 79 పంచాయితీలు గెలువగా జనగామ మండలంలోనే 21 పంచాయితీలుంటే 11 పంచాయితీలు బీఆర్ఎస్ గెలుపొందిందన్నారు. 5 సర్పంచ్‌లు గెలిచిన కాంగ్రెస్ ఎలా సర్పంచ్‌ల ఫోరం దక్కించుకుంటుందని విమర్శించారు. జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి అంతా బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి విమర్శలు మాని ప్రజా బలంతో ప్రజల ఆశీస్సులు పొందాలని సూచించారు. గ్రామ పంచాయితి ఎన్నికలలో విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే మున్సిపల్ ఎన్నికలలో గెలిచి చూపించాలని సవాల్ చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిపై విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ పోకల జమున, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, ఉడుగుల కిష్టయ్య, రావెల రవి, సతీష్, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ టెస్ట్‌కు కొడకండ్ల గురుకులం విద్యార్థినిలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌కు కొడకండ్ల గురుకులం విద్యార్థినిలు ఎంపికవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్‌కుమార్ తెలిపారు. మంగళవారం తెలంగాణ మ్యాథ్స్ ఫోరం వారిచే నిర్వహించబడిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో కొడకండ్ల గురుకులంకు చెందిన విద్యార్థినిలు ఎం.సహస్ర, ఎ.సన, ఇద్దరు రెసిడెన్షియల్, మోడల్ స్కూల్ కేటగిరిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఇంకా ఎన్నో ప్రతిభా పురస్కారాలు సాధించాలని ఆకాంక్షించారు.జనవరి 4న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొననున్నారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినిలను అభినందించారు.

# ప్రజల సౌకర్యార్థం రోడ్డు పునరుద్ధరణ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని పోలీస్టేషన్ ముందుగల పాత రోడ్డు పునరుద్ధరణ పనులను సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ మంగళవారం చేపట్టారు.ఈ సందర్భంగా చెత్తాచెదారంతో నిండి ఉండడంతో ట్రాక్టర్‌తో చెట్లు,చెత్తను తొలగించారు. గతంలో ఉన్న రోడ్డు చెత్తా చెదారంతో ప్రజలు నడవడానికి అనువుగా లేక ఇబ్బందులెదుర్కొంటున్నారని గమనించిన సర్పంచ్ ప్రజల సౌకర్యార్థం పంచాయితి ఎన్నికలలో శుభ్రం చేయించారు.గుపులుగా ఉండొద్దని ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన బుధరావుపేట సర్పంచ్



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను బుధరావుపేట సర్పంచ్ రాణి గోవర్ధన్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బుధరావుపేటలో హాస్టల్‌లో ఉన్న సమస్యల గురించి విద్యార్థిలను అడిగి తెలుసుకొని హాస్టల్‌లో ఉన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఉన్న సమస్యలని వెంటనే పరిష్కరిస్తానని బుధరావుపేట సర్పంచ్ పెసరు రాణిగోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, మోడల్ స్కూల్ చైర్మన్ పరిటాల కృష్ణవేణి రామారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పేరక సునీత,12వ వార్డు సభ్యులు రఫియాబేగం యాకూబ్, హాస్టల్ ఏఎన్ఎం, వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తుల తాకిడీతో ఆలయాలు కిటకిటలాడాయి. ప్రతి ఏటా ఆషాడమాసంలో వచ్చే ఏకాదశికి హిందూమతంలో అత్యంత ప్రత్యేకత ఉంది. మంగళవారం వైకుంఠ వాసుడైన మహావిష్ణువు నాలుగు నెలల పాటు యోగ నిద్రలోకి వెళ్తారని భక్తుల నమ్మకం. దీంతో విష్ణు ఆలయాలను సందర్శించి శ్రీహరిని భక్తితో కొలుస్తారు. భగవంతుతున్ని స్మరిస్తూ ఉపవాసం ఉంటే మంచిదని భక్తుల నమ్మకం. ఈ ఏకాదశిని తొలి ఏకాదశి అని కూడా అంటారు. హిందువులు జరుపుకునే పండుగులు ఏకాదశి తర్వాతనే ప్రారంభం అవుతాయని పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు